క్లుప్తంగా

ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి సన్మానం



వర్ధన్నపేట : ఇంటర్ ఫస్టియర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఇల్లంద చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బేతి సాంబయ్య ఆధ్వర్యంలో శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన గోనె ఉదయచంద్రిక ఇంటర్ మొదటి సంవత్సరంలో 461/470 టాపర్‌గా నిలిచింది. దీంతో గ్రామస్తులు ఉదయ చంద్రికకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఊట్ల పెద్దిరెడ్డి, బేతి రమేష్, పోశాల సుధాకర్ పాల్గొన్నారు.

వృద్ధుడు కనిపించడం లేదని ఫిర్యాదు

పరకాల : మూడ్రోజులుగా వృద్ధుడు కనిపించడం లేదంటూ అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఇనుగాల కొంరయ్య ఈనెల 28న ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. అతడి తిరిగి రాకపోవడంతో అతడి కొడుకు కిషోర్, కుటుంబీకులు బంధువుల, తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లయ్య కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. వృద్ధుడి సమాచారం ఎవరికైనా తెలిస్తే సీఐ కిషన్‌కు సెల్ నంబర్ 8712685224, ఎస్సై శివకృష్ణకు 9502655598 లేదా 8555081351, 9705462747 సెల్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

'మిషన్ వాత్సల్య'తో అనాథలకు మేలు

నడికూడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మిషన్ వాత్సల్య' పథకంతో అనాథలకు మేలు జరుగుతుందని నర్సక్కపల్లె సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన బాలల సంరక్షణ కమిటీ సమావేశంలో 'మిషన్ వాత్సల్య' లబ్ధికోసం అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సర్పంచ్ సాంబశివరెడ్డి మాట్లాడారు. గ్రామం నుంచి 20 మంది దరఖాస్తు చేసుకోగా అర్హమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. అర్హుల వివరాలను ప్రభుత్వానికి పంపి లబ్ధి చేకూరేలా చొరవ తీసుకుంటామని చెప్పారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగుర్ల ధర్మారావు, అంగన్‌వాడీ టీచర్లు సరిత, కొడెపాక సుప్రియ, రజని, లక్ష్మీ, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

దామెర : మండలంలోని దుర్గంపేట్ గ్రామానికి చెందిన కూనమల్ల సురేందర్ కుటుంబానికి అతడి పదో తరగతి నాటి మిత్రులు రూ.50 వేల సాయం అందించారు. సురేందర్ అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో అతడితో కలిసి 1997–98లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. నగదు సాయం అందించారు. సురేందర్ కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని తెలిపారు. అందజేసిన వారిలో సురేందర్ స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యూనిఫాంల అందజేత

కేసముద్రం: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం, ఇనుగుర్తి పీహెచ్‌సీ నర్సులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి గుణగంటి అశోక్, రాహుల్, మధు, రాము, రాజు, వెంకన్న, నర్సయ్య, రాజా, ప్రశాంత్, వెంకట్, అశోక్, వెంకటేశ్వర్లు, వైద్యులు సంధ్య, మౌనిక, ఎఎన్‌ఎంలు కవిత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గోవుల పంపిణీ

కేసముద్రం: మండలంలోని తారాసింగ్‌తండా జీపీలో గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ శనివారం పది మంది రైతులకు ఉచితంగా గోవులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోశాల కోఆర్డినేటర్ దుర్గం రోజా, ఎఫ్‌సీసీ చైర్మన్ రవి, తిరుపతిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చీరల వితరణ

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామంలో శనివారం సువర్ణలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి, ధన్నసరి సొసైటీ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, వెంకటమల్లు, సూరయ్య, రవిందర్, శ్రీనివాస్, సుమన్, కరుణాకర్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..



రాయపర్తిలో..



నల్లబెల్లిలో..



కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై హర్షం

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు శనివారం వర్ధన్నపేట, పర్వతగిరి, చెన్నారావుపేట, సంగెం, రాయపర్తి, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని జంక్షన్లలో, ప్రధాన రహదారుల్లో బాణ సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో అటు కేంద్రంలోనూ.. ఇటు రాష్ట్రంలోనూ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ: బాణసంచా కాల్చుతున్న రంజిత్‌రెడ్డి, నాయకులు



సంగెం : బాణసంచా కాల్చుతున్న నాయకులు



పర్వతగిరిలో నినాదాలు చేస్తున్న నేతలు



చెన్నారావుపేటలో..

బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

- ఇరు కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్
- బాలికను సఖి కేంద్రానికి తరలింపు

వర్ధన్నపేట: బాల్యవివాహాల నిరోధానికి ప్రభుత్వం, అధికారులు కృషి చేసినా కొంతమందిలో ఇంకా చైతన్యం రావడం లేదు. బాల్యవివాహాలతో నష్టపోతామని తెలిసి కూడా వివాహాలు చేయాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. తాజాగా వర్ధన్నపేట పట్టణ పరిధిలోని నీలగిరిస్వామి తండాలో శుక్రవారం రాత్రి బాల్యవివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారు. తండాకు చెందిన దంపతులకు మైనర్ బాలిక ఉంది. బాలిక ఇటీవలే పదో తరగతి పరీక్ష రాసింది. పట్టణ పరిధిలోని గుబ్బెటి తండాకు చెందిన యువకుడితో వివాహం నిశ్చయించారు. శనివారం రాత్రి నీలగిరిస్వామి తండాలో పెళ్లికి రెడీ అయ్యారు. సమాచారం అందుకున్న ఎస్సై రామారావు పోలీస్ సిబ్బందితో వెళ్లి వివాహాన్ని అడ్డుకున్నారు. ఇరు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్ పిల్లలకు పెళ్లి చేయాలని చూస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆ బాలికను సఖీ కేంద్రానికి తరలించారు.

యాకూబ్‌రెడ్డికి జెడ్పీటీసీ పరామర్శ



యాకూబ్‌రెడ్డిని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, నాయకులు

రాయపర్తి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తాళ్ల యాకూబ్‌రెడ్డిని శనివారం జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పరామర్శించారు. హనుమకొండలోని ప్రైవేటు చికిత్స పొందుతుండగా పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాకన్న, రాజురెడ్డి ఉన్నారు.

క్రీడలతో విద్యార్థులకు ఆరోగ్యం



వర్ధన్నపేట : క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పారావు

వర్ధన్నపేట : క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు వస్తాయని స్థానిక ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడలు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయగా శనివారం క్రీడామైదానాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, 400 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ ఆరెల్లి శ్రవంతి అంజన్‌రావు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పీఈటీలు బి వీరస్వామి, ఎం.రాజు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, సరస్వతీ, భవాని, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న సీఎం కప్ –2023 క్రీడోత్సవాల్లో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ ఊడుగుల సునిత కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నటు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతిని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలో 2023 సీఎం కప్ క్రీడలను నిర్వహించేందుకు స్థానిక క్రీడాప్రాంగణ స్థలాన్ని పరిశీలించినట్లు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తెలిపారు. శనివారం ఎంపీడీఓ గుగులోతు కిషన్ నాయక్‌తో కలిసి క్రీడలను నిర్వహించేందుకును అనువైన స్థలంగా ఏర్పాట్లు చేయిస్తున్నట్లు చెప్పారు. ఆటలపోటీల టీంలను నమోదు చేసుకునేందుకు ఎంఈఓ రంగయ్య 9440036154 నంబర్, పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీల ఎన్నిక



వెంకటేశం



రాజశేఖర్

రాయపర్తి: మండలకేంద్రంలోని అంగడిప్రాంతంలో శనివారం శ్రీ కృష్ణ యాదవ సంఘం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్రి వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా నాగుల రాంబాబు, ప్రధానకార్యదర్శిగా కుంట రమేష్, సహాయకార్యదర్శిగా కుంట మధుతో సభ్యులను ఎన్నుకున్నారు. సలహాదారులు మరికొంతమందిని ఎన్నిక చేసినట్లు తెలిపారు. యూత్ అధ్యక్షుడిగా బక్కతట్ల రాజశేఖర్, 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు వెంకటేశం తెలిపారు.

పండగను ఘనంగా నిర్వహించుకోవాలి



మంత్రి దయాకర్‌రావును కలిసి ఆహ్వానిస్తున్న గ్రామస్తులు

రాయపర్తి : మండలంలోని మైలారంలో నిర్వహించనున్న సీతారామచంద్ర, లక్ష్మణ సమేత, భక్తాంజనేయ, శ్రీగణేష, వైనతేయ, శ్రీరుద్రనందీశ్వర, నవగ్రహ, పాండురంగ పునఃప్రతిష్ఠ శిలాధ్వజస్తంభమహా ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకానికి రావాలని గ్రామస్తులు మంత్రి దయాకర్‌రావును ఆహ్వానించినట్లు తెలిపారు. ఈనెల 26, 31 వరకు నిర్వహించే కార్యక్రమానికి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పండుగను స్నేహపూర్వకంగా జరుపుకోవాలని సూచించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఎంపీటీసీ వెంకన్న, మండల కోఆప్షన్ సభ్యుడు అష్రఫ్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, రవీందర్‌రెడ్డి, వెంకన్న, సుధాకర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, నర్సయ్య, వెంకటయ్య, ఎల్లస్వామి ఉన్నారు.

స్నేహితురాలికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

రాయపర్తి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితురాలు వాణిశ్రీ తండ్రి సాయిరెడ్డి మృతి చెందగా శనివారం తనతో చదువుకున్న స్నేహితులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం రూ.15,516 ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎండీ అస్గర్ అలీ, మచ్చ శ్రీనివాస్, కె.కొంరయ్య తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండ



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న రంజిత్‌రెడ్డి

నెక్కొండ: ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. మండంలోని నాగారం గ్రామానికి చెందిన బారాజు సత్తయ్య ఇటీవల ఊరచెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడన్నారు. మృతుడు పార్టీ సభ్యత్వం పొంది ఉండడంతో రూ. 2 లక్షల ప్రమాద బీమా ఉందని పేర్కొన్నారు. మృతుడి కుమారుడు రమేష్‌కు బీమా చెక్కు అందించామన్నారు. అందజేసిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ చౌహాన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, నాయకులు హరిప్రసాద్, బండి శివకుమార్, ఈదునూరి సాయికృష్ణ, తదితరులు ఉన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం : రైతులు ధాన్యాన్ని విక్రయించుకునే సమయంలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని ధర్మరావుపేటలో శనివారం భగత్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శృతిపూర్ణచందర్, ఏఈఓ సంతోష్, ఎఫ్‌పీఓ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ యాకస్వామి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

దీక్ష విరమణకు తరలిన స్వాములు



నెక్కొండ: ఇరుముడితో కొండగట్టుకు బయలుదేరుతున్న స్వాములు

నెక్కొండ: ఆధ్యాత్మిక బాటను ఎంచుకున్న పలువురు నియమ, నిష్ఠలతో హనుమాన్ మాలధారులు శనివారం కొండగట్టుకు బయలుదేరారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజల అనంతరం గురుస్వామిచే హనుమాన్ స్వాములు ఇరుముడి ధరించారు. వీరభద్రస్వామి, ఆవురుపల్లి కేదారి, విజేందర్, నిరంజన్, రామారపు రాము, రాజశేఖర్, శ్రీనివాస్, అనిల్, సంపత్, అఖిల్, మణికంఠ, స్వాముల కుటుంబ సభ్యులు ఉన్నారు.

నర్సంపేట : పట్టణంలోని శివాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ స్వాములు శనివారం ఇరుముడులు ధరించారు. ఆదివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దీక్షపరులు భద్రాచలం సీతారాముల పుణ్యక్షేత్రం, కొండగట్టు అంజన్న క్షేత్రానికి ఇరుముడితో బయలుదేరి వెళ్లారు.

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని ఏనుగల్లులో గ్రామ హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో శనివారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులకు గ్రామానికి చెందిన ముస్లిం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: నలభై రోజుల హనుమాన్ మాల విరమణకు శనివారం స్వాములు బయలుదేరారు. ఉదయం హనుమాన్ దేవాలయానికి కుటుంబ సమేతంగా చేరుకుని పూజలు నిర్వహించారు. ఇరుముడితో పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం కొండగట్టు, భద్రాచలంతో పాటు పలు దేవాలయాలకు ఇరుముడి కోసం వెళ్లారు.

రాయపర్తి: మండలంలోని బంధనపల్లి నుంచి హనుమాన్ మాలధారులు ఇరుముడి కోసం శనివారం కొండగట్టుకు తరలివెళ్లారు. గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరలిన వారిలో శ్రవణ్‌కుమార్, జయంత్, ఎల్కపల్లి రమేష్, రాజేందర్, శశికుమార్ తదితరులు ఉన్నారు.



పర్వతగిరిలో భక్తులకు అన్నదానం చేస్తున్న హనుమాన్ మాలధారులు



చెన్నారావుపేట : ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ భక్తులు



నర్సంపేట : ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ దీక్షాపరులు



రాయపర్తి : కొండగట్టుకు తరలివెళ్తున్న హనుమాన్ మాలధారులు

సోని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న రాజాసాహెబ్

నర్సంపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని మృతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి ఎండీ.రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో శనివారం కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నేటికి బలవన్మరణాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడితే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు అనేవి ఉండవని, అన్ని రంగాలను పర్మినెంట్ చేస్తామని నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినప్పటికీ నేటికి ఆచరణకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, ఖానాపురం, చెన్నారావుపేట మండలా కార్యదర్శులు యాదగిరి, రమేష్, ఏఐటీయూసీ జిల్లా బాధ్యులు ఎండీ.మాషిక్, పాల్గొన్నారు.

చెన్నారావుపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని మృతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎంసీపీఐయూ మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. సోని మృతికి బాధ్యత వహిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

భవనాల నిర్మాణాన్ని రాజకీయం చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నర్సంపేట : కుల సంఘ భవనాల నిర్మాణంలో రాజకీయం చేయొద్దని దళిత ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో కుల సంఘ భవనాల నిర్మాణంలో ప్రజల్లో గందరగోళం ఏర్పడి నిర్మాణం జరుగుతుందా జరగదా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రముఖులను కలిసి వాస్తవాలను నిజనిర్ధారణ కమిటీ ప్రజలకు తెలియజేస్తుందన్నారు. కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, సభ్యులుగా కల్లెపల్లి ప్రణయ్‌దీప్, గుంటి వీరప్రకాశ్, కోట డేవిడ్, కోట డేవిడ్, సాంబరాతి మల్లేషం, తడుగుల విజయ్, బోయిని నారాయణ, అందె రవి, చాంద్‌పాషా, సలహాదారులుగా రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ, గుంటి శ్రీనివాస్, బరిగెల నర్సయ్య ఎన్నికయ్యారు. సమావేశంలో గొర్రె సాంబయ్య, లలిత, ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ గునిగంటి ఈశ్వర్, యాకుబ్, కరుణాకర్ పాల్గొన్నారు.